


## వ్యక్తిగత పరిశుభ్రత పరిసర పరిశుభ్రతపై

# అవగాహన ర్యాలీ






**దెందులూరు జనవరి 10 నవభూమి** ఎక్కువ అనారోగ్య సమస్యలు వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత లోపించడం వలన మనకు సంక్రమిస్తాయని కాబట్టి ప్రజలు వ్యక్తిగత మరియు పరిసర పరిశుభ్రత పాటించాలని జిల్లా మలేరియా అధికారి పి ఎస్ ఎస్ ప్రసాద్ సూచించారు గోపన్నపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మసీదుపాడు గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం వలన కామెర్లు టైఫాయిడ్, అతిసార వ్యాధులు సంభవిస్తాయని పరిసరాలు పరిశుభ్రత లోపించడం వలన దోమలు వృద్ధి చెంది తద్వారా డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి వ్యాధుల ప్రభలే అవకాశం ఉంది కాబట్టి మనకి ఎక్కువగా హాని చేసే దోమలు మంచినిటి నిల్వ ప్రాంతాలైన డ్రమ్ములు, తొట్టెలు, ఓవర్హెడ్ ట్యాంకులు, రుబ్రోలు, గ్రైండర్స్ , పూల కుండీలు ఫ్లవర్ వాసులు మూతలు లేని నూతులు మొదలగు ప్రాంతాల్లో పెరుగుతాయి కాబట్టి ప్రజలు వారానికి ఒకసారి కడిగి మూతలు పట్టుకోవాలని జ్వరం వస్తే అసలు అశ్రద్ధ చేయకుండా దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని డెంగు మలేరియా పరీక్షలు ఉచితంగా అవసరమైన వారికి చేయబడతాయని సూచించారు అనంతరం గృహాలలో మలాథియాన్ స్ప్రెయిన్, మురికి కాలువులో ఆబేట్ ద్రావణం పిచ్చికారి, ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రోజా లలిత అసిస్టెంట్ మలేరియా అధికారి జే.గోవిందరావు ఆరోగ్య విస్తరణాధికారి కేత సత్యనారాయణ సూపర్వైజర్స్ , నాగమల్లేశ్వరరావు హెల్త్ అసిస్టెంట్ మేకా శ్రీనివాసరావు ఇర్ఫాన్, ఆదినారాయణ ఆరోగ్య కార్యకర్తలు పద్మ, బేబీ పంచాయతీ సెక్రెటరీ,ఆశా కార్యకర్తలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కోనసీమ కలెక్టరేట్లో ముందస్తు

# సంక్రాంతి సంబరాలు



2

## కోడిపందేలు, పేకాట, మట్కా నిర్వహకులపై కఠిన

# చర్యలు తీసుకుంటాం

- సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు
- సంక్రాంతి సెలవులకు విహార యాత్రలకు వెళ్లేవారు
- స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి:జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల – నవభూమి:** కోడిపందేలు, పేకాట, మట్కా నిర్వహుకుల పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. శుక్రవారం జిల్లా ఎస్పీ స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి సంక్రాంతి సెలవుల దృష్ట్యా దొంగతనాలు, కోడిపందేలు, పేకాట, ఇతర జూద క్రీడలను కట్టడి చేసేందుకు జిల్లా ప్రజలకు పలు సూచనలు చేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తున్నామని ఎస్పీ తెలిపారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలైన కోడిపందేలు, జూదం, మట్కా వంటి వాటి వలన అనేక మంది సులభంగా వచ్చే అధిక డబ్బులకు ఆశపడి పందేలు కాసి వారి ధనాన్ని నష్టపోతున్నారన్నారు. కనుక జిల్లాలో కోడిపందేలు, జూదం నిర్వహించకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో కోడిపందాలు, పేకాట, మట్కా నిర్వహించిన ప్రదేశాలపై, నిర్వాహకులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా జిల్లాలో కోడిపందాలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సంక్రాంతి సెలవులను పురస్కరించుకొని ఇంటికి తాళం వేసి స్వగ్రామాలకు, విహారయాత్రలకు, తీర్థయాత్రలకు ఇతర ప్రాంతాలకు వెళ్లదలచిన వారు స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం తెలపాలని ఎస్పీ సూచించారు. సమాచారం అందించిన వారి గృహాల పై నిరంతర పోలీస్ నిఘా ఉంచడంతో పాటు ఆ ప్రాంతంలో పోలీస్ గస్తీ పెంచడం జరుగుతుందన్నారు. గస్తీ విధులలో ఉన్న పోలీస్ సిబ్బంది తరచు ఆ గృహాన్ని సందర్శించడం జరుగుతుందన్నారు. ఇంటిలో బంగారం, వెండి ఆభరణాలు ఇతర విలువైన వస్తువులు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో, లేదా ఇతర సురక్షితమైన ప్రదేశాలలో భద్రపరుచుకోవాలని ఎస్పీ సూచించారు. దొంగతనాలను అరికట్టుటలో, అవాంఛనీయ ఘటనలు నివారించడంలో, కోడిపందాలు, పేకాట, ఇతర జూద క్రీడలను అరికట్టడంలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓకి (లేదా) డయల్ 112 కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు ప్రజల సహకారం తోడైతే మెరుగైన సేవలను అందించగలుగుతామని ఎస్పీ తెలిపారు.



2

# రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పరిశీలించిన ఎస్సై మహమ్మద్ రఫీ



**మేదరమెట్ల, నవభూమి** కొరిశపాడు మండలం మెదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో %చీఎ% 16 జాతీయ రహదారి వద్ద ప్రమాదం జరుగు స్థలాలను ఎస్సై మహమ్మద్ రఫీ టోల్గేట్ మేనేజర్ తో కలిసి పరిశీలించారు. ప్రమాదం జరుగు స్థలం వద్ద తీసుకోవలసిన తక్షణ చర్యలు గురించి వారు చర్చించారు. ప్రమాద సూచికలు ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకుంటే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఎస్సై మహమ్మద్ రఫీ తెలియజేశారు. ప్రమాదాల నివారణకు ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ప్రమాదాలు తీవ్రత దృష్ట్యా మరింత కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని ఎస్సై మహమ్మద్ రఫీ తెలియచేశారు

# అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవలు




**కర్లపాలెం, జనవరి 10 నవభూమి** అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఛందోలుకు చెందిన నిరుపేద కుటుంబం కు 10 కేజీల బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్ వలి ( ఆర్మీ ) మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ బాష ,షేక్ ఇబ్రహీం, షేక్ హాబీబ్,బహదూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

# దేవతా వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

**మాడుగుల జనవరి 10 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయం వద్ద పురాతన కాలం నాటి దేవతా వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి పురస్కరించుకుని శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవతా వృక్షం ఉండే ప్రదేశం లో ప్రతి సోమవారం సంత జరుగుతుంది.ఈ దేవతా వృక్షం ప్రాంగణం చుట్టూ అపరిశుభ్రంగా ఉండటం వలన దీనికి ఒక రూపు రేఖలు ఇవ్వాలని కో ఆప్షన్ మెంబర్ షేక్ ఉన్నిష భావించారు.ఆమె తన నిధుల నుంచి లక్షా యాభై వేల రూపాయలతో చెట్టు చుట్టూ దిమ్మను ఆధునీకరించి స్టీల్ గేట్లు అమర్చి , చాలా అందంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.



## కోనసీమ కలెక్టరేట్లో ముందస్తు

# సంక్రాంతి సంబరాలు

- సాంస్కృత సంప్రదాయాల ఉట్టిపడే తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి
- కలెక్టర్ మహేష్ కుమార్ కోనసీమ జిల్లా వాసులకు సంక్రాంతి శుభాకాంక్షలు








**అమలాపురం నవభూమి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఉద్యోగులతో అంగరంగ వైభవంగా భోగిమంటలో రంగవల్లులు ముగ్గులు వేసి టగ్ ఆఫ్ వార్ పోటీలు ఘనంగా జరిపారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోనసీమ జిల్లా ప్రజానీకానికి ముందస్తుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు సాంస్కృత సాంప్రదాయాల ఉట్టుపడే తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి పండుగ అని ఈ సంక్రాంతి ప్రజలందరి జీవితాల్లో వెలిగి నింపాలని ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో జీవించాలని ప్రజానీకం అందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజానీకానికి మరొకసారి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి మాట్లాడుతూ తెలుగు వారు జరుపుకునే ప్రతి పండగ కు ఒక విశిష్ట మైన చరిత్ర ఉందన్నారు మన సాంస్కృత సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు పాటిస్తూ గౌరవించాలని సంక్రాంతి పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్ని పండుగలు తిథి ఆధారంగా జరుపుకుంటే సంక్రాంతి మాత్రం సూర్య గమనం ఆధారంగా జరుపుకునే పండగ సంక్రాంతి పండగని ఆమె తెలిపారు అందుకే అత్యంత ప్రాముఖ్యమైన ఈ సంక్రాంతి పండుగ పంటలు సమృద్ధిగా పండి ఉత్పత్తుల చేతికి అందిన సందర్భంగా ఎంతో ఆనంద ఉత్సవాలతో ఈ పండుగను బంధుమిత్రులతో సాంస్కృత సంప్రదాయాలకు అద్దం పెట్టే రీతిలో అత్యంత వైభవపాతంగా నిర్వహించుకోవాలన్నారు కోనసీమ వాసులు రంగవల్లు ప్రభలు తో ఊరేగింపుగా బాణాసంచి పేల్చుతూ అత్యంత వైభవంగా జరుపుకుంటారని ఈ పండుగను స్థానిక కలెక్టరేట్లో చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఉద్యోగుల తో టగ్ ఆఫ్ వార్ పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. ఆనందోత్సవాల మధ్య కలెక్టరేట్లో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా భోగి మంటలు ప్రభలు వివిధ నృత్యాలతో తెలుగుదనం ఉట్టిపడేలా అలంకరణలతో సంక్రాంతి శోభ ఉట్టిపడేలా తీర్చిది. తెలుగు సాంప్రదాయాలతో పంచికట్టుతో ధరించిన కలెక్టరేట్ పరిపాలన అధికారి కాశీ విశ్వేశ్వరరావును జిల్లా జాయింట్ కలెక్టర్ అభినందించారు అందరిని కలెక్టరేట్ అభినందించి అనంతరం క మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం బాల సరస్వతి. జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి డీఎస్సీ మెంబర్ శ్రీనివాస్. సీనియర్ అసిస్టెంట్ కిషోర్ కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి దేవతల ఆశీస్సులు

# నగర ప్రజలపై ఉండాలి

- వైకుంఠ ఏకాదశి సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆకాంక్ష
- నగరంలోని ప్రధాన వైష్ణవ ఆలయాల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పూజలు

**అనంతపురం జనవరి 10 నవభూమి** ముక్కోటి దేవతల ఆశీస్సులు అనంతపురం నగర ప్రజల పై ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆయన నగరంలోని పలు వైష్ణవ ఆలయాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. ఉత్తర ద్వారం మీదుగా వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా పాతూరు చెన్నకేశవస్వామి ఆలయం, శ్రీకంఠం సర్కిలోని వెంకటేశ్వర స్వామి, హౌసింగ్ బోర్డు వెంకటేశ్వరస్వామి ఆలయాలకు వెళ్లారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, టిడిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి.. ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. అర్చకులు ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందించారు. క్యూలైన్లలో ఉన్న భక్తులనడిగి ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. అక్కడున్న పోలీసులకు, ఆలయ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గ ప్రజలకు స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవ ర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తినివ్వాలని కోరుకున్నట్టు తెలిపారు. ఆలయాల వద్ద పోలీసులు, నిర్వాహకులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారని.. గత రెండు మూడు రోజులుగా ఎంతో శ్రమించారన్నారు. వేలాది మంది ఆలయాలకు వస్తున్నా.. ఎక్కడా ఇబ్బంది లేకుండా చేశారన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు ఆలయాల వద్ద సంయనంతో ఉండాలని.. కాస్త ఆలస్యమైనా అందరికీ దర్శనం కలిగేలా ఏర్పాట్లు జరిగాయన్నారు. ఎవరూ తొందరగా వెళ్లాలని తోపులాటలు చేసుకోవద్దని నగర ప్రజలకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.



# 'మాతృ, శిశు మరణాలు అరికట్టాలి "

## డియంహెచ్ఓఈబి దేవి

**అనంతపురం జనవరి 10 నవభూమి** జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి దేవి అధ్యక్షతన నవంబర్ , డిసెంబర్ మాసంలో జిల్లాలో జరిగినమాతృమరణాలు ,శిశు మరణాలు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్స్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది .ఈ సమీక్షా సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూమాతృమరణాలు శిశుమరణాలు నివారించాలని , ముఖ్యంగా శిశు మరణం మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనాయి మరణానికి గల కారణాలు తెలుసుకొని. మరో సారి అలాంటికారణం తో మరణం జరగకుండా డాక్టర్స్ , సిబ్బంది తగినచర్యలుతీసుకోవాలన్నారు . అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు ,ఐ సి డి యస్. ప్రాజెక్టు వారు,గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుండా చూడాలని ఆదేసించారు .ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ,ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు,ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. . రక్త హీనత వున్నా ,గుండె సంబంధిత సమస్యలు వున్నా ,తక్కువ ఎత్తు ,,తల్లి గర్భం లో ఉమ్మనీరు తక్కవ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన , హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు . ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్.వైద్య సిబ్బందికి. గర్భిణీ స్త్రీలకు ,, తల్లి ,బిడ్డ కు సంబందించిన ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని ఆదేశించారు . శిశు మరణాలవిషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్న ఏ శిశు వు ఐన నెలలు నిండక పుట్టిన , లేదా తక్కువ బరువుతో పుట్టిన ,శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది పడుతున్న , యన్ ఆర్ సి లో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు , మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించ కూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు. బుడ్డి పాలు తాగించడం మంచిది కాదన్నారు. అంతిమంగా ఏ శిశువు జన్మిస్తూ మరణించ కూడదు ఏ తల్లి జన్మనిస్తూ మరణించ కూడదని తెలిపారు .ఈ సమావేశంలో డి సి హెచ్ ఎస్ డా పాల్ రవికుమార్ ,మత్తు మందు నిపుణులు డా నవీన్ కుమార్, జిల్లా వ్యాధి నిరోధ టీకాల అధికారి డా యుగంధర్ ,సూపర్ వైస్సార్ బి వి రాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహ రిసెప్షన్‌కు హాజరైన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

నూతన వధూవరులను ఆశీర్వదించిన పల్లె కుటుంబ సభ్యులు

**అనంతపురం నవభూమి** కర్నూలు పట్టణంలోని శాప్ క్యాంప్ లో జరిగిన రాష్ట్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ,శిల్పా భరత్ కుమార్తె బొమ్మిడాల ఆర్య పాణ్యం నలిన్ వెడ్స్ బొమ్మిడాల వెంకట నలిన్ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి శుక్రవారం పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై నూతన వధూవరులనుఆశీర్వదించారుఈ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి కర్నూలుకు విచ్చేసిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వారి కోడలు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కుటుంబ సభ్యులను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ వారి కుమారుడు రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ అపూర్వస్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ వివాహ వేడుకల్లో నూతన వధూవరులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లు ఆశీర్వదించారు.



# విజయవాడ నుంచి గూడూరు వరకు నాల్గో రైల్వే లైన్

◆ **బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్**

**బాపట్ల – నవభూమి :** విజయవాడ నుంచి గూడూరు వరకు నాల్గొవ రైల్వే లైన్ మంజూరు అయ్యిందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్ సభ పానెల్ స్పీకర్, హెూమ్ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ వెల్లడించారు. స్థానిక కలెక్టరేట్ లో దిశ(జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం) చైర్మన్ పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది. బాపట్ల జిల్లా అభివృద్ధి కొరకు కేంద్రం మంజూరు చేసిన పలు ప్రాజెక్టులను వివరించారు.రేపల్లె నుంచి బాపట్ల వరకు కొత్తగా రైల్వే లైన్ మంజూరు చేస్తూ కేంద్ర రైల్వేశాఖ మంత్రి ఉత్తర్వులు జారీ చేసినట్లు పార్లమెంట్ కృష్ణ ప్రసాద్ ప్రకటించారు. ప్రస్తుతం రైల్వే మూడవలైన నిర్మాణం జరుగుతుండగా నాల్గొవ రైల్వే లైన్ నిర్మించాలని నాలుగు సార్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసి విన్నవించగా మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతో ఆయా జిల్లాల ప్రజల ప్రయాణ ఇబ్బందులన్నీ తొలగిపోతాయన్నారు. నాల్గొవ రైల్వే లైన్ నిర్మాణంతో బహుళ ప్రయోజనం ఉంటుందన్నారు. తెనాలి–రేపల్లె రైల్వే మార్గంలో రెండవ రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర మంత్రి ఉత్తర్వులు మంజూరు చేశారన్నారు. వేమూరు నియోజకవర్గ ప్రజల కొరకు డెల్టా ఎక్స్ ప్రెస్ నిలపడానికి కేంద్రం అనుమతులు ఇచ్చిందన్నారు. గుంటూరు– నిజాంపట్నం వరకు నాలుగు రహదారుల గ్రీన్ ఫీల్డ్ మంజూరు అయ్యిందని తేనేటి కృష్ణ ప్రసాద్ వెల్లడించారు. జిల్లాకు ఎంతో ప్రయోజనం ఉంటుందని ఆయన వివరించారు. మచిలీపట్నం నుండి ఒంగోలు వరకు ఉన్న 216 జాతీయ రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరింప చేయడానికి కేంద్రం అనుమతులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులు జరిగితే జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగంగా మారనుందని వివరించారు. కేంద్రం మంజూరు చేసిన ప్రాజెక్టులన్ని అమల్లోకి వస్తే జిల్లా అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పాడిపశువుల సంరక్షణ రైతుకు భారం కాదు..

# లాభదాయకం చేస్తున్నాం

◆ **గత ప్రభుత్వంలో బిల్లులు మంజూరవ్వక రైతులు ఇబ్బంది పడ్డారు**

◆ **గోకులం షెడ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

◆ **పండుగ వాతావరణంలో గోకులం షెడ్ల ప్రారంభోత్సవం**

◆ **మంజూరైన ప్రతి షెడ్డు నిర్మాణం జరగాల్సిందేనన్న ఎమ్మెల్యే సునీత**

**అనంతపురం జనవరి 10 నవభూమి** పాడిపశువుల సంరక్షణ అంటే రైతుకు భారం కాదు.. లాభదాయకంగా మారుస్తున్న ప్రభుత్వం ఇది అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కనగానపల్లి, రామగిరి మండలాల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న గోకులం షెడ్లను ఆమె అధికారులు, రైతులు, టీడీపీ నాయకులతో కలసి ప్రారంభించారు. పల్లెపండుగ – పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల గ్రామంలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గోకులం షెడ్డును ఆమె ప్రారంభించారు. అలాగే నిర్మాణంలో ఉన్న గోకులం షెడ్లను పరిశీలించారు. లబ్ధిదారులను అడిగి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామంలో పూర్తైన రెండు గోకులం షెడ్స్ ను స్థానిక మండల, పంచాయతీ నాయకులు, అధికారులతో కలసి ప్రారంభించారు. అనంతరం కుళ్లాయప్ప అనే రైతు సాగుచేసిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. పంట అనుకున్న మేర దిగుబడి రాలేదని.. నష్టం వాటిల్లినట్టు రైతు వాపోయారు. వ్యవసాయశాఖ అధికారులతో మాట్లాడి పరిహారం వచ్చేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒక పండుగ వాతావరణంలో గోకులం షెడ్ల ప్రారంభోత్సవం జరుగుతోందన్నారు. నేటి నుంచి వరుసగా మూడు రోజుల పాటు ఈ ప్రారంభోత్సవాలు ఉంటాయన్నారు. కనగానపల్లి మండలంలో మొత్తం 109షెడ్లు మంజూరు కాగా.. ఇప్పటికే 58పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ఒక్క ముత్తవకుంట్లలో 11మంజూరైనట్టు వివరించారు. రామగిరి మండలంలో 56 మంజూరు కాగా 15ఇప్పటికే పూర్తయ్యాయని..మిగిలినవి త్వరలోనే పూర్తి చేస్తారన్నారు. ఒక్క పాపిరెడ్డిపల్లిలోనే 6 షెడ్లు మంజూరు కాగా మూడు పూర్తైనట్టు తెలిపారు. ప్రభుత్వం రైతుల విషయంలో ఎక్కువ చొరవ తీసుకుంటోందన్నారు. గత ప్రభుత్వంలో మినీ గోకులం షెడ్లు నిర్మాణం చేపట్టి.. సరైన సమయంలో బిల్లులు చెల్లించక రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పాడి రైతుల్ని ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో గోకులం షెడ్లు పెద్ద ఎత్తున మంజూరు చేస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు. షెడ్లు మంజూరైన చోట టెక్నికల్ శాంక్షన్ వచ్చిన వెంటనే జియో ట్యాగింగ్ తప్పనిసరిగా చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. వంద శాతం టెక్నికల్ శాంక్షన్, జియో ట్యాగింగ్ చేయించాలన్నారు. భౌతికంగా పనులు పూర్తి అయిన చోట అందుకు సంబంధించిన పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన నమూనా ప్రకారం గోకులం షెడ్ల నిర్మాణం జరగాలన్నారు. ఎవరైనా నిర్మాణాలు చేపట్టకపోతే.. అవి రద్దయ్యే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం ఎంతో మంచి ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.





# యువత క్రీడల్లో రాణించాలి

## మంత్రాలయం తెదేపా సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన టీడీపీ సీనియర్ నాయకులు





**కౌతాళం, నవభూమి :**యువత క్రీడల్లో రాణించాలని మంత్రాలయం తెదేపా సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని హాల్వి శ్రీ సిద్ధేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. శ్రీ మహంతేశ్వర స్వామి, తెదేపా సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య గెలుపొందిన జట్టుకు మొదట బహుమతిగా సురేష్ నాయుడు రూ.50,000 రెండవ బహుమతి రూ.30,000 హాల్వి కూటమి నాయకులు అందచేస్తారని వారు చెప్పారు. ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణతో నడుచుకోవాలని, మీ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఉన్నతమైన స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. ఆటలో గెలుపు, ఓటములు సహజమని, అందరూ కలిసి మెలసి సంతోషంగా ఆడాలన్నారు. గెలిచిన వాళ్ళు ఇంకా ఉన్నతమైన స్థానాలకు వెళ్ళడానికి ప్రయత్నం చేయాలన్నారు. ఓడిన వాళ్ళు ఎక్కడ మనం తప్పు చేశామో సరిదిద్దుకుని ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం జట్టు క్రీడాకారుల పరిచయ కార్యక్రమం నిర్వహించి కుంటనహాళు వర్సెస్ కుంభళనురు మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమములో టీడీపీ సీనియర్ నాయకులు చిన్న సిద్దయ్య, కురువ నాగేష్, హనుమంతు, ఈడిగ హనుమంతు, సోము, మైబు, వీరేష్, లక్కే గోవిందు , బసవరాజు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన చిలకా ప్రవీణ్ కుమార్



**నెల్లూరు,జనవరి 10,(నవభూమి)::** భారతీయ జనతా పార్టీ ప్రజల అభిప్రాయాలు, సమస్యలను పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్లగల గడం,ప్రజలకు అనుకూలమైన పరిష్కారాలను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది అని,ఇటీవల మధుమేహ వ్యాధిగ్రస్తుల సమస్యను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 2024వ సంవత్సరం నవంబర్ 29 తేదీన కొంతమంది వృద్ధులు తన దగ్గరకు వచ్చి రైల్వేలో దూర ప్రయాణాలు చేసేటప్పుడు డయాబెటిక్ పేషంట్లకి ఆహారము దొరకడం ఇబ్బందికరంగా ఉందని అని వృద్ధులు తన దృష్టికి తీసుకొని రావడం జరిగింది అన్నారు. ఈ విషయంపై వెంటనే కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవికి ఈమెయిల్, సి పి జి ఆర్ ఎమ్మెస్ పోర్టల్ ద్వారా సమస్యను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్ళి వారి పీఏతో కూడా మాట్లాడటం జరిగిందని చిలకా ప్రవీణ్ కుమార్ తెలిపారు.దీనికి సంబంధించి, గ్రీవెన్స్ ఐడి:(ఎం ఓ ఆర్ ఎల్ వై/ఈ 2024/0032279),రైల్వే మంత్రి సంబంధిత రైల్వే అధికారులకు ఈ సమస్యను పరిష్కరించేందుకు ఫార్వర్డ్ చేశారు.ఈ సమస్యను పరిష్కరించిన అశ్విని వైష్ణవికి,రైల్వే అధికారులకు చిలుకా ప్రవీణ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## దారిద్ర్య రేఖ దిగువన ఉండే కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి

# జిల్లా అధికారులు కృషి చేయాలి

◆ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్







**బాపట్ల – నవాభూమి :** పేదరిక నిర్మూలన లక్ష్యంతో దారిద్ర్య రేఖ దిగువన ఉండే కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి జిల్లా అధికారులు కృషి చేయాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్ సభ పానెల్ స్పీకర్, హోమ్ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు.స్థానిక కలెక్టరేట్ లో దిశ(జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం) చైర్మన్ పార్లమెంట్ సభ్యులు అధ్యక్షతన శుక్రవారం సమావేశం జరిగింది.15 శాఖలలో కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా అమలవుతున్న 44 పథకాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు.స్వర్ణాంధ్రప్రదేశ్-2047 డాక్యుమెంటరీని పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి కలిసి జిల్లాలో విడుదల చేశారు. పేద కుటుంబాలు పేదరికం నుంచి బయటికి రావడం, సంతోషంగా జీవించే అవకాశాలు కల్పించడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముఖ్య ఉద్దేశమని పార్లమెంట్ సభ్యులు పునరుద్ఘాటించారు. ప్రధానంగా ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య అందించడం, నైపుణ్యాలకు మెరుగులు దిద్దడం, ఉద్యోగ అవకాశాలు పొందేలా అభివృద్ధి అవకాశాలు కల్పించాలన్నారు. రానున్న ఐదేళ్లలో బాపట్ల జిల్లా నుంచి ఒక లక్ష మంది యువతీ, యువకులతో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యతగా వివరించారు. ప్రజలందరికీ మెరుగైన వైద్యం, సురక్షితమైన తాగునీరు సరఫరా, పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని అధికారులకు ఆయన మార్గ నిర్దేశం చేశారు. జిల్లా అధికారులలో సమన్వయం లోపించిందన్నారు. పేదరిక నిర్మూలన కోసం ప్రవేశపెట్టిన పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలయ్యేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. బాపట్ల జిల్లాలో పేదరికాన్ని ఎలా నిర్మూలించాలో, దారిద్ర్య రేఖ దిగువున ఉన్న కుటుంబాలను అభివృద్ధిలోకి తీసుకురావాలనే అంశంపై అధికారులకు సమగ్ర ప్రణాళిక ఉండాలన్నారు. లక్ష్యాలను చేరుకునే దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో 67 పథకాలు నడుస్తుంటే 44 పథకాల వివరాలనే ఇవ్వడంపై అధికారులను ప్రశ్నించారు. సమాచారం ఇవ్వలేని పరిస్థితిలో జిల్లా అధికారులు ఉండరాదని, ఇలాంటివి భవిష్యత్తులో పునరావృతం కారాదన్నారు. జిల్లా అధికారులు సమగ్ర సమాచారంతో సమావేశాలకు హాజరు కావాలన్నారు.బాపట్లలోని ప్రతి ఇంటికి కొళాయిల ద్వారా సురక్షితమైన తాగునీరు సరఫరా చేయడానికి జలజీవన్ మిషన్ కింద కేంద్రం నిధులను వెచ్చిస్తున్నట్లు కృష్ణ ప్రసాద్ తెలిపారు. ప్రకాశం బ్యారేజీ వద్ద ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసి అక్కడి నుంచి 18 మండలాలకు తాగునీరు అందిస్తామన్నారు. అద్దంకి, పర్చూరు నియోజకవర్గాలకు ఎన్ ఎస్ పి వద్ద ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్మిస్తామన్నారు. తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందన్నారు. జిల్లాకు అదనపు నిధులు వెచ్చించేలా డిపిఆర్ సిద్ధమవుతుందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద మంజూరైన గృహాలలో 15వేల నిర్మాణాలు మొదలు కాకపోవడంపై అధికారులను నిలదీశారు. ప్రస్తుతం కేంద్రం, రాష్ట్రం కలిసి ఒక ఇంటికి రూ.2.5 లక్షలు నిధులు ఇస్తుంటే పురోగతి సాధించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పేదలు పక్కా గృహాలు నిర్మించుకునేలా చైతన్యపర్చాలన్నారు. గ్రామీణ్ గృహాలకు నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా అధికారులు ముందుకు సాగాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా నిరుపేదలకు జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందుకోసం జిల్లాకు రూ.261 కోట్ల నిధులు కేటాయిస్తే ప్రస్తుతం రూ.186 కోట్లు వినియోగంపై సమీక్షించారు. 2.66 లక్షల కుటుంబాలకు జాబ్ కార్డులు జారీ చేశామన్నారు. ప్రత్యేక డ్రైవ్ ద్వారా 1,649 ఎస్టి కుటుంబాలకు రెండు నెలలలో జాబ్ కార్డులు ఇచ్చామన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ చేపడుతున్న శిక్షణలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.10 ట్రేడ్ లలో యువత నైపుణ్యాలపై శిక్షణలు ఇచ్చేలా అధికారులు ప్రణాళికల రూపొందించుకోవాలన్నారు. పరిశ్రమల స్థాపనకు యువతను ప్రోత్సహించాలని ఆదేశించారు. ఉద్యమ్ పోర్టల్ లో యువత తమ పేర్లు నమోదు చేసుకునేలా విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు.జగ్జీవన్ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ పొందుతున్న 45 వేల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సూర్య ఘర్ యోజనను వర్తింపచేయాలని పార్లమెంటు సభ్యులు తెలిపారు. డి ఆర్ డి ఏ ద్వారా ఆయా కుటుంబాలకు రుణ సదుపాయం కల్పించి పూర్తిస్థాయిలో సౌర విద్యుత్ వినియోగించుకునేలా యూనిట్ లు మంజూరు చేయాలన్నారు. ఈ పథకం అమలులో రాష్ట్రంలోని బాపట్ల జిల్లా నంబర్ వన్ గా నిలిచేలా అధికారులు పనిచేయాలన్నారు. నిరుపేదలకు భారం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సామాజిక భద్రత పింఛన్ అమలులో అక్రమాలు జరగకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. పింఛన్ లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు ఫిర్యాదులు వస్తే సహించేది లేదన్నారు. ప్రత్యేకంగా హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ప్రజలకు అత్యవసరమైన రహదారులను నిర్మించాలని పిఆర్ ఇంజినీర్లకు సూచించారు. మండలాలు, ఇతర గ్రామాలను అనుసంధానిస్తూ రహదారులను నిర్మించడానికి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్స్, కంప్యూటర్ ల్యాబ్స్ నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని డీఈఓ ను ఆయన ఆదేశించారు. పోషకాలు అధికంగా ఉండే పౌష్టికాహారం తీసుకోవడంపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. పీఎం శ్రీ పథకం అమలుపై ఆరా తీశారు.మెరుగైన వైద్యం కొరకు జిల్లా వైద్యశాల ఏర్పాటుపై అవసరమైన ప్రతిపాదనలు పంపాలని పార్లమెంట్ సభ్యులు చెప్పారు. 100 పడకలతో సామాజిక వైద్యశాల మంజూరు కొరకు కేంద్రం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. అద్దంకిలో 50 పడకల సామాజిక వైద్యశాల, ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఎన్ ఆర్ ఎల్ ఎం పథకం కింద గ్రామీణుల జీవనోపాధి వృద్ధి కొరకు సహకరించాలన్నారు. ముద్రా రుణాలు విరివిగా ఇవ్వాలన్నారు. మహిళలను లక్షాధికారులను చేసే పథకంపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రుణాలు ఇవ్వడంలో సంబంధిత శాఖల అధికారులకు బ్యాంకులు సహకరించాలన్నారు. జిల్లాలోని 1.90 లక్షల మంది రైతులకు ఫసల్ బీమా వర్తింపచేయాలన్నారు. పొలాలలో సౌర విద్యుత్ తో మోటార్లు వినియోగించుకోవడానికి విద్యుత్ శాఖ తమ సహకారం అందించాలన్నారు. రైతుల సంక్షేమం కొరకు ఇప్పటికే 165 ఫీడర్స్ మంజూరు చేశామన్నారు. అర్హులైన వారందరికీ మంజూరు చేయాలని ఆదేశించారు. సూర్య ఘర్ పథకం అర్హులైన వారందరికీ వర్తించేలా సమర్థంగా అమలు చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల కొరకు నిజాంపట్నంలో టీబీ ల్యాబ్ ఉన్నప్పటికీ సాంకేతిక నిపుణులు లేకపోవడంతో నిరుపయోగంగా మారిందన్నారు. తక్షణమే వారిని నియమించి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉండేలా సహకరించాలని ఆయన చెప్పారు.

– కేంద్రం నిధులతో అమలయ్యే పథకాలు ప్రజలకు వర్తించేలా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. పేదరిక కుటుంబాలు ఉండరాదని ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుందన్నారు. వాటిని నిరుపేదలు సద్వినియోగం చేసుకుని దారిద్ర్య రేఖ దిగువ నుంచి బయటకు వచ్చేంతవరకు మీ తోడ్పాటునందించాలన్నారు. సమావేశంలో చర్చించిన ప్రతి అంశాన్ని అధికారులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో అమలుపై ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణం పూర్తయితే తక్షణమే స్వాధీనం చేసుకుని వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఆస్పత్రి కొరకు ప్రతిపాదనలు పంపాలని ఆయన చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ప్రకాశం జిల్లా జడ్పీ సీఈవో చిరంజీవి, గుంటూరు జెడ్పీ సీఈవో జ్యోతిబసు, రేపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శనగ పంటను పరిశీలించి.. రైతులకు సూచనలు

## సైంటిస్ట్ రమేష్ బాబు



**దైవాలరావూరు, వభూమి** దైవాలరావూరు లోని శనగ పంటను కెవికె సైంటిస్ట్ రమేష్ బాబు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు రైతులు శనగ లో కాండం కుళ్ళిపోవుట, ఎండిపోవట వంటి సమస్యలను సైంటిస్ట్ దృష్టికి తీసుకువెళ్లారు. పంట సాగు చేయకముందు విత్తన శుద్ధి చేస్తే ఇలాంటి సమస్యలు రావని ఆయన రైతులకు సూచించారు. కాండం కుళ్ళిపోకుండా ఉండటానికి ఎకరాకు పావు కేజీ సాఫ్ మందు ను పిచికారి చేయాలని ఆయన రైతులకు తెలియజేశారు. అలాగే సాగుచేసిన పంటకు తప్పనిసరిగా పంట నమోదు చేయించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ ధనరాజ్, ఏవో శ్రీనివాసరావు మరియు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి అనగానికి ఎమ్మెల్యే వేగేశన శుభాకాంక్షలు



**బాపట్ల –నవభూమి:** మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన పురస్కరించుకొని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. మంత్రి అనగాని ప్రజాసేవకుడుగా గుర్తింపు పొందారని ప్రజల కోసం నిరంతరం పనిచేసే నేతగా పేరు గడించారన్నారు. మున్ముందు మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

# మోద కొండమ్మ అమ్మవారి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన

**మాడుగుల నవభూమి** : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి పనులు చేపట్టడానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఎంపీటీసీ ముమ్మిన రమణ బాబు 2 లక్షల రూపాయల తో అమ్మవారి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి పనులు ప్రారంభించారు.శంకుస్థాపన సాలూరు కృపా నిధి దంపతులు మరియు ముమ్మిన రమణ బాబు తదితరులు కలిసి ప్రహరీ గోడ నిర్మాణా నికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్,గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు , ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ , పడాల అప్పల నాయుడు , రాయపురెడ్డి కొండల రావు , పడాల వెంకట రాజు, పోతిన జగదీష్ , మజ్జి ఏసు , గాడి కొండల రావు , గొల్లవిల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి సెలవుల్లో తరగతులు నిర్వహించే పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

## నిబంధనలు ఉల్లఘించిన శ్రీ బాలాజీ ప్రైవేట్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

## ఏఐఎస్ఎఫ్ నాయకులు



**కౌతాళం,నవభూమి** సంక్రాంతి సెలవుల్లో తరగతులు నిర్వహించే పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మంత్రాలయం తాలూకా ఉపాధ్యక్షుడు కే.మంజునాథ్, కౌతాళం మండల అధ్యక్షుడు సాయి వర్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని కుంటనహాల్ గ్రామంలో శ్రీ బాలాజీ ఇంగ్లీష్ మీడియం ప్రవేట్ స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్రాంతి సెలవులు ఉన్నా కూడా విచ్చలవిడిగా క్లాసులు నిర్వహిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే శ్రీ బాలాజీ ప్రవేట్ స్కూల్ ను సీజ్ చేసి , గుర్తింపు రద్దు చేయాలని విద్యాశాఖ అధికారులను కోరారు. సంక్రాంతి రోజుల్లో క్లాసులు నిర్వహించే రాదని యాజమాన్యంకు చెప్పినా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారన్నారు. అలాగే స్కూల్కు వెళ్లే విద్యార్థులకు బాత్ రూమ్స్ , స్కూల్ నేమ్ బోర్డు , గేటు కూడా లేదన్నారు. సంక్రాంతి సెలవులలో ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వానికి విరుద్ధంగా పాఠశాలలో క్లాస్ నిర్వహిస్తే అలాంటి విద్యాసంస్థలను సీజ్ చేసి వాటి గుర్తింపు రద్దు చేయాలని విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ ఎఫ్ మండల కార్యదర్శి హనుమేష్, స్వామి, గురు, మహేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలను జయప్రదం చేయండి



**యర్రగొండ పాలెం నవభూమి జనవరి 10** పుల్లలచెరువు మండల కేంద్రంలో ఈనెల 13 నుండి 15 వరకు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పిఎల్ఎన్సీ ఫౌండేషన్ చైర్మన్ పొట్లపల్లి బాలకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలకు రంగవల్లుల పోటీలు, షటిల్ డబుల్స్ బ్యాడ్మింటన్ పోటీలు, గోమాతలకు ప్రత్యేక అలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గలవారు పోటీల్లో పాల్గొని సంక్రాంతి సంబరాలను జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.విజేతలకు విలువైన బహుమతులు అందజేస్తామని తెలిపారు.

# ముక్కోటి ముహూర్తం..ట్రయల్ పందెంతో శ్రీకారం

**అల్లవరం, నవభూమి** :సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలకు పందెం బరులు సిద్ధమయ్యాయి. పోలీసుల హెచ్చరికలు, కోర్టు ఆంక్షల ఉన్నప్పటికీ అల్లవరం మండలంలోని పలు గ్రామాల్లో కోడిపందాలకు తగ్గేదే లే అంటూ పందాల నిర్వాహకులు రంగం సిద్ధంచేశారు. ఇప్పటికే బరుల ఏర్పాటులో బిజీగా ఉన్న వీరంతా ముక్కోటికి ముహూర్తం అంటూ కొన్నిచోట్ల ట్రయల్ పందాలు వేయడం విశేషం. ఏకా దశి మంచి ముహూర్తంగా ఉంటుందని, పందాలకు ఏ ఆటంకాలు రాకూడదని కోరుకుంటూ ట్రయల్ (కత్తు లు లేకుండా డింకీ పందెం) పందాలు వేసినట్టు సమా చారం. అల్లవరం మండలంలోని అల్లవరం సడక్ రోడ్డు, గుడ్డివానిచింత, కోడూరుపాడు, ఆకులవారిపేట, తూర్పులంక, గోడి, రెల్లుగడ్డ, కొమరగిరిపట్నం, గుండెపూడి, దేవగుప్తంతో సహా పదకొండు చోట్ల కోడిపందాలకు సై అంటూ పందెంబరులు సిద్ధమయ్యాయి. షామియానాలు కట్టి ఫ్లడ్ లైట్ల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కోర్టు ఆంక్షలు, పోలీసుల హెచ్చరికల నేపథ్యంలో రాజకీయ సిఫారసు అండతో కోడి పందాలు సజావుగా సాగే ఏర్పాట్లు చకచకా జరిగిపోయాయి.

# జనసేన నాయకులు స్వర్గీయ డాక్టర్ మద్దుకూరి చంద్రశేఖర్ మరణం పార్టీకి తీరని లోటు



**దెందులూరు జనవరి 10 నవభూమి** జనసేన పార్టీని ఏలూరు జిల్లాతో పాటు దెందులూరు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో బలోపేతానికి కృషి చేసిన రిటైర్డ్ ప్రభుత్వ వైద్యులు స్వర్గీయ మద్దుకూరి చంద్రశేఖర్ మృతి చెందడం చాలా బాధాకరమని పలువురు జనసేన పార్టీ నాయకులు అన్నారు. దెందులూరు నియోజకవర్గానికి చెందిన వీర మహిళ నాయకురాలు కొఠారు లక్ష్మి తండ్రి. మరియు దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషుకు మామగారైన మద్దుకూరి చంద్రశేఖర్ మరణం బాధాకరమని పలువురన్నారు. జనసేన నాయకులు మద్దుకూరి చంద్రశేఖర్ సంతాప సభను (పెద్ద కార్యం) ఈనెల 19వ తేదీన ఏలూరు మినీ బైపాస్ లోని క్రాంతి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నామని జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు లక్ష్మీ దంపతులు తెలిపారు

# కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలు చేయలేదు ..ఆరుగురికి డెత్ సర్టిఫికెట్లు మాత్రం ఇవ్వగలిగారు

**కొత్తపేట నవభూమి** :తిరుపతి సంఘటన చంద్రబాబు పరిపాలనా వైఫల్యమే అని మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి విమర్శించారు.రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలు చేయలేదు గానీ ఆరుగురికి డెత్ సర్టిఫికెట్లు మాత్రం ఇవ్వగలిగారని ఎద్దేవా చేశారు. ఈ ఘటనలో కేవలం డిఎస్పీ పై చర్యలు తీసుకుని పెద్దలను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.జరిగిన ఘోరాన్ని కప్పిపుచ్చేందుకు కూటమినేతలు సినిమా చూపించారని,చంద్రబాబు తిరుపతి పర్యటన ప్రజలను మభ్యపెట్టేందుకు చేసిన ప్రయత్నమే అని అన్నారు.చంద్రబాబు ఈ విషయంలో కొత్త భాష్యం చెబుతున్నారని, అక్కడి పరిస్థితిని మసిపూసి మారేడుకాయ చేస్తున్నారని తెలిపారు.ఇదంతా దేవుడి తప్పేనని బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి వ్యాఖ్యానించడం దారుణమన్నారు. చివరకు తప్పును వెంకటేశ్వర స్వామికి ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు.చంద్రబాబు గతంలో తిరుపతి లడ్డును అపహాస్యం చేశారని, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై నింద మోపే ప్రయత్నం చేశారని అన్నారు.గతంలో విశాఖలో ప్రమాదం జరిగితే బాధితులకు రూ. కోటి పరిహారం చంద్రబాబు డిమాండ్ చేశారని గుర్తు చేశారు.ఇప్పుడు చంద్రబాబు రూ. కోటి పరిహారం ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. బాధితులకు రూ. 50 లక్షల పరిహారం అందించాలని,పరిహారం టిటిడి నిధుల నుంచి తీసుకోకుండా ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల



# పేదల అభ్యున్నతికి అనగాని కృషి అమోఘం

### రెవిన్యూ మంత్రి జన్మదినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ఏలూరి





**అమరావతి,నవభూమి** ప్రజాసేవ లక్ష్యంగా, పేదల అభ్యున్నతికి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అనునిత్యం కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం రేపల్లె ఎమ్మెల్యే అనగాని క్యాంపు కార్యాలయంలో మంత్రి జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే ఏలూరి హాజరయ్యారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మంత్రి అనగానికి తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో అనగాని మంత్రిగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సంచలన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను గుర్తించి రైతాంగ శ్రేయస్సు కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. రాజకీయాల్లోకి రాకముందు నుంచి ప్రజాసేవకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. పేదల సేవే పరమావధిగా పనిచేస్తూ రేపల్లె ప్రజలకు ఆపద్బాంధవుడుగా నిలిచారన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అనగాని చేస్తున్న కృషి అమోఘం అన్నారు. ఇటు నియోజకవర్గ అభివృద్ధి మరోవైపు ప్రజాసేవ.. మంత్రిగా ప్రజలకు ప్రభుత్వ లక్ష్యాలు చేరవేయడంలో నిరంతరం మంత్రి అనగాని పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు , హోం మంత్రి వంగలపూడి అనిత, విద్యుత్ శాఖ గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యేలు నరేంద్ర వర్మ, ఉగ్ర నరసింహారెడ్డి, నక్క ఆనంద్ బాబు, అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలు టీజర్ను రిలీజ్ విడుదల చేసిన ఎమ్మెల్యే ఆనందరావు

**ఉప్పలగుప్తం నవభూమి;** ఈనెల 13,14,15 తేదీలలో ఉప్పలగుప్తం మండలం సూరసేన యానం బీచ్ లో జరుగు సంక్రాంతి సంబరాలకు సంబంధించిన వీడియో టీజర్ను రిలీజ్ చేసిన గౌరవ అయితే బత్తుల ఆనందరావు మరియు సంక్రాంతి సంబరాల గ్రామ పెద్దల కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు కమిటీ పెద్దలు మాట్లాడుతూ దూర ప్రాంతాల్లో ఉన్న వారంతా కూడా ఈ సంక్రాంతి సంబరాలు విజయవంతం చేయాలని కోరారు అలాగే గత బీచ్ వాలీబాల్ లో ట్రాఫిక్ సమస్యలు ఉన్న దృష్టిలో పెట్టుకొని ఇబ్బందులు లేకుండా రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ కమిటీసభ్యులు తెలియజేశారుఈ కార్యక్రమంలో పలచోళ్ళ పద్మనాభం, అయిత బత్తుల రాజశేఖర్, ఉలిశెట్టి దొరబాబు, ఉలిచిట్టి నరసింహారావు, ఈవెంట్ ఆర్గనైజింగ్ సతీష్, మేకల నానాజీ, వాసు రాజు, రేవు తిరుపతిరావు, చీకట్ల శ్రీను అయితే బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు



### తిరుపతి చరిత్రలో ఇలాంటి

# సంఘటన ఎప్పుడు జరగలేదు

- 6 మంది భక్తులు మరణించారు. 40 మందికి తీవ్ర గాయాలు
- సనాతన యోధుడు అనే చెప్పుకునే పవన్ కళ్యాణ్
- మగాడివి అయితే ఎన్డీఏ నుంచి బయటికి వచ్చి మాట్లాడు?
- రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదు



**అనంతపురం నవభూమి** తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆలయం ఏర్పడినప్పటి నుంచి చరిత్రలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోలేదు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే తిరుపతిలో 6 మంది భక్తాదులు, 40 మంది భక్తాదులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వైకుంఠ ఏకాదశి పండుగ సందర్భంగా బుధవారం రాత్రి 11 గంటల సమయంలో భక్తాదులు వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి క్యూ లైన్ లో నిలబడి ఉంటే ఒక్కసారిగా పోలీసులు క్యూలైన్ వదలడంతో ఒకరిపై ఒకరు తోసుకోవడం వల్ల 6 మంది భక్తాదులు, 40 మంది భక్తాదులకు తీవ్ర గాయాలు అయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భద్రతను ఏర్పాటు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని రాప్తాడు వైయస్సార్సీపీ నేత , మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఇండియా కూటమీ పై తీవ్రంగా ధ్వజం ఎత్తారు. అనంతపురం నగరంలోని రెండో రోడ్డులో ఉన్నా వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సనాతన వాదిని సనాతన యోధుడు అనే చెప్పుకునే జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తిరుపతిలో ఇంత ఘోరమైన సంఘటన జరిగితే ఎందుకు స్పందించలేదని పవన్ కళ్యాణ్ ని ప్రశ్నించారు. హిందువులను ఇబ్బంది పెడితే హిందువుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ప్రవర్తిస్తే యుద్ధం చేస్తానని పవన్ కళ్యాణ్ చెప్పడం జరిగిందని మరి కూటమిలో భాగస్వామి అయినా చంద్రబాబు నాయుడు పై యుద్ధం ప్రకటిస్తావా అని ప్రకాష్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే దమ్ము పవన్ కళ్యాణ్ కు లేదన్నారు. పవన్ కళ్యాణ్ నీవు మగాడివైతే ఎన్డీఏ కూటమి నుంచి బయటికి వచ్చి మాట్లాడాలని పేర్కొన్నారు. టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి వెంటనే ఆ పదవుల నుంచి తప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లా కుప్పంలో మూడు రోజులపాటు ఉన్నారని సెక్యూరిటీ, అధికార యంత్రాంగం అంతా చంద్రబాబు దగ్గర ఉన్నారని తిరుమల తిరుపతి దేవస్థానంలో లక్షల మంది భక్తాదులు వస్తుంటే అక్కడ ఎందుకు సెక్యూరిటీ ఏర్పాటు చేయలేదని అన్నారు. అనంతపురం జిల్లాలో అనంతపూర్ నగరంలో నందమూరి బాలకృష్ణ సినిమా ఫ్రీ రిలీజ్ ఫంక్షన్ ను ఏర్పాటు చేశారని ఆ ఫంక్షన్ కు 14 మంది ఎమ్మెల్యేలు ఇద్దరూ ఎంపీలను ఆహ్వానం పలికారని మంత్రి నారా లోకేషు, సినీ నటుడు బాలకృష్ణ హాజరవుతున్న నేపథ్యంలో అనంతపురం జిల్లా అధికార యంత్రాంగం, పోలీసులు ఆ ప్రోగ్రాంను సక్సెస్ చేయడానికి శ్రద్ధ పెట్టారు తప్ప తిరుమలలో లక్షల మంది భక్తదులు వచ్చిన నేపథ్యంలో ఎందుకు భద్రత ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. బిఆర్ నాయుడు అనే వ్యక్తి ఏ రోజు ధార్మిక సంస్థలలో లేరని ప్రజా జీవితంలో ఆయన కనబడలేదని, ఎప్పుడూ కూడా ఏ పదవి చేయలేదని అలాంటి వ్యక్తికి టీటీడీ చైర్మన్గా ఎలా నియమించారో అర్థం కాలేదన్నారు. మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ని గద్దె దించడానికి బి ఆర్ నాయుడు తన ఛానల్లో విష ప్రచారం చేసినందుకు చంద్రబాబు నాయుడు టిటిడి చైర్మన్ పదవిని ఇవ్వడం జరిగిందన్నారు. పవన్ కళ్యాణ్ ఎన్నో మార్లు తన ప్రసంగాల్లో ఐ ఏ ఎస్ లు తన మాట వినలేదని చెప్పడం జరిగిందని ప్రభుత్వం ఎన్నో తప్పిదాలు చేస్తున్న పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై విమర్శలు చేయలేదని నీకు దమ్ము ధైర్యం మగాడివైతే ఎన్డీఏ కూటమి నుంచి బయటికి వచ్చి మాట్లాడాలని అన్నారు. గత 108 రోజుల క్రితం తిరుమలలో లడ్డూలో కల్తీ జరిగిందని మాట్లాడిన మీరు భారతదేశంలో హిందూ సాంప్రదాయంలో 108 అనే సంఖ్యకు ఎంతో ప్రాధాన్యత ఉందని 108 రోజుల తర్వాత తిరుమలలో 6 మంది భక్తాదులు మరణించారని ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. ఏడు నెలల్లో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అన్నారు. చంద్రబాబు నాయుడు ఎప్పుడు హిందూ మతం పేరుతో బిజెపితో జతకట్టి అధికారంలోకి వస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు జరిగిన సంఘటన గురించి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వద్ద క్షమాపణలు కోరి ప్రజల్లోకి రావాలన్నారు. చంద్రబాబును నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జోగన్నపాలెం మౌలానా మాకా విద్య సంస్థల్లో

# అత్యుత్తమ ప్రమాణాలతో విద్య

**దెందులూరు జనవరి 10 నవభూమి** దెందులూరు మండలం జోగన్న పాలెం లోని ఏడో మైలు వద్ద ఉన్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉన్నత పాఠశాల మరియు కళాశాల లో అత్యున్నతమైన ప్రమాణాలతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న మాకా యాజమాన్యాన్ని ప్రముఖ మోటివేషన్ స్పీకర్ షఫీ అభినందించారు. మాకా పాఠశాలను ఆయన సందర్శించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖీ అయ్యారు. జీవిత ప్రమాణాలను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలని అంశంపై విద్యార్థులతో చర్చ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాకా సెట్ విద్యా సంస్థలో చదివిన విద్యార్థులు ఏ దేశంలోనైనా రాణించగలిగే కోహినూర్ వజ్రంలా తయారు చేస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం షఫీ ని మాక విద్యాసంస్థ చైర్మన్ మహమ్మద్ వసీవుల్లా వారిని ఘనంగా సత్కరించారు.












# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



**కొరిశపాడు, జనవరి 10 (నవభూమి)** కొరిశపాడు ఫ్లైఓవర్ వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కొరిశపాడుకు చెందిన నారాయణ రోడ్డు దాటే క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతనకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడు పరిస్థితి విషమంగా ఉండటంతో ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఒంగోలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# బాధితున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**అనంతపురం జనవరి 10 నవభూమి** రాప్తాడు నియోజకవర్గం రూరల్ మండలం కురుగుంట పంచాయతీ వై.యస్.ఆర్ కాలనీ కి చెందిన ముస్తఫా అనంతపురం లోని కిమ్స్ సవేరా హాస్పిటల్ లో గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి స్వయంగా కిమ్స్ సవేరా హాస్పిటల్ కి వెళ్లి ముస్తఫా ని పరామర్శించారు. ఆయన ఆరోగ్యం పరిస్థితిపై ఆరా తీశారు. చికిత్స అందిస్తున్న వైద్యులు తో మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని. ధైర్యంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి భరోసా కల్పించారు.

# కలెక్టరేట్‌లో ముగ్గుల పోటీలు

**అనంతపురం, నవభూమి:** కలెక్టరేట్ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఏ.పీ.ఆర్.ఎస్.ఏ కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు హరిప్రసాద్, కార్యదర్శి దాసరి భరత్ కుమార్, కోశాధికారి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ వారి కార్యాలయములో సంక్రాంతి సందర్భముగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో కలెక్టరేట్ కాంపౌండ్ లోని కలెక్టరేట్ సిబ్బంది, కె.ఆర్.ఆర్.సీ యూనిట్, పి.జి.ఆర్.ఎస్ యూనిట్ , డి.ఎస్.వో కార్యాలయ సిబ్బంది, సర్వే శాఖ సిబ్బంది, యూనియన్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి ఏ.మాలోల ముఖ్య అతిథిగా హాజరై ముగ్గుల పోటీల్లో విజేతలను ప్రకటించి బహుమతులని ప్రదానం చేశారు. కె.ఆర్.ఆర్.సీ తహసీల్దార్ వాణిశ్రీ, టైపిస్ట్ ఆర్.రేఖ బృందం మొదటి బహుమతి సాధించారు, సర్వే శాఖ వారి బృందం రెండవ బహుమతి సాధించారు. యూనియన్ బ్యాంకు వారి బృందం మూడవ బహుమతి సాధించారు. మిగితా వారందరికీ పార్టిసిపేషన్ బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ రూప్లా నాయక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి అలెగ్జాండర్, ఏపి.ఆర్.ఎస్.ఏ జిల్లా అధ్యక్షుడు దివాకర్, జాయింట్ సెక్రటరీ అక్రం మరియు కలెక్టరేట్ సిబ్బంది హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# రావులపాలెం నుండి హైదరాబాద్‌కు కొత్త బస్సులు





**రావులపాలెం నవభూమి:** రావులపాలెం హైదరాబాద్ రూటులో నడిపేందుకు రావులపాలెం డిపోకు వచ్చిన రెండు కొత్త బస్సులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు.పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ రావులపాలెం డిపో పారిశుధ్య కార్మికులకు సంక్రాంతి పండుగ సందర్భంగా మైగాపుల గురవయ్య నాయుడు సమకూర్చిన చీరలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, జక్కంపూడి వెంకటస్వామి,మైగపుల గురవయ్య నాయుడు,పెచ్చేటి చిన్నారావు,అంబటి కిషోర్ వి సత్యనారాయణ రెడ్డీ (చిన్న కె వి ),పెచ్చెట్టి చిన్నారావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భాష్యంలో సంక్రాంతి సంబరాలు

**కొత్తపేట, నవభూమి:** అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలి,అదే మన నిజమైన సంక్రాంతి మన సాంప్రదాయాలు,మన అభిరుచులకు తగిన అసలు సిసలైన పండుగ సంక్రాంతి పండుగ అని భాష్యం ప్రిన్సిపాల్ ఎం.లోకేశ్వరరావు అన్నారు. భాష్యం స్కూల్ ఆవరణంలో సంక్రాంతి సందర్భంగా,గొబ్బెమ్మలు, భోగి మంటలు,రంగవల్లులు,భోగి పళ్ళు,పిండి వంటలు, గోరింటాకు,ఆటలు,పాటలతో విద్యార్థులు ఘనంగా సంక్రాంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ప్రిన్సిపల్ జె.శ్రీనివాసరావు,ప్రిన్సిపాల్ ఎం.లోకేశ్వరరావు,చాంప్స్ ప్రిన్సిపాల్ ఎన్.రమాజ్యోతి,విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలు






**దెందులూరు జనవరి 10 నవభూమి** దెందులూరు మండలం గంగన్నగూడెం గ్రామంలోని శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా కరుల పండుగ శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధినేత బోయిపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. సంక్రాంతి సందర్భంగా భోగిమంటలు భోగి పళ్ళు సంప్రదాయ దుస్తులు ధరించి సంక్రాంతి వేడుకల ప్రాముఖ్యతను తెలియపరుస్తూ శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థిని విద్యార్థులు సంప్రదాయబద్ధంగా నూతన సంక్రాంతి వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# భూసేకరణ పూర్తయిన ప్రాంతాల్లో రైల్వే లైన్ నిర్మాణ పనులు ప్రారంభించాలి

**అమలాపురం, నవభూమి:** కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్‌లో భాగంగా భూ సేకరణ పూర్తి అయిన ప్రాంతాల్లో రైల్వేలైన్ నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ రైల్వేశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం కోనసీమ రైల్వేలైన్‌కు సంబంధించి రైల్వేలైన్ నిర్మాణ పనుల పురోగతిపై రెవెన్యూ, రైల్వేశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేలైన్‌లో భాగంగా భూసేకరణ పూర్తి అయిన ప్రాంతాల్లోని భూమిని రైల్వే అధికారులు స్వాధీనం చేసుకుని నిర్మాణ పనులను ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. అయినవిల్లి మండలంలోని శానపల్లిలంక, సిరిపల్లి, మాగాం, అమలాపురం రూరల్ మండలంలోని ఎ.వేమవరం, భట్నవిల్లి గ్రామాల్లో రైల్వేలైన్‌కు సంబంధించిన భూసేకరణ పూర్తయిందన్నా రు. రైల్వే అధికారులు గ్రామానికి ఒక ప్రత్యేక బృందం చొప్పున పంపించి నిర్మాణ పనులను ప్రారంభించాలని సూచించారు. సంబంధిత రెవెన్యూ అధికారులు ఆయా గ్రామాల్లో గతం లో భూ సేకరణ పూర్తి అయిన భూములను సర్వేచేసి హద్దులను గుర్తించి రైల్వే అధికారులకు తక్షణం అప్పగించాలన్నారు.

# మంత్రి గొట్టిపాటి రవికుమార్ సుడిగాలి పర్యటన











**యర్రగొండపాలెం నవభూమి జనవరి 10** దోర్నాల మండలంలో సుడిగాలి పర్యటన చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధి దయంగా రాష్ట్ర ప్రభుత్వము పనిచేస్తుందని ఇటువంటి ప్రభుత్వానికి గిరిజనుల తోడు ఎల్లప్పుడూ ఉండాలి అని పిలుపునిచ్చారు సంక్షేమ అభివృద్ధి తెలుగుదేశం పార్టీతో సాధ్యమని తెలిపారు. గిరిజన ప్రాంతలు అభివృద్ధి చెందాలి అని సిమెంట్ రోడ్లు. విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తాముఅని తెలిపారు గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి , తెలుగుదేశం పార్టీ. గిరిజనుల అభివృద్ధికి బాటఅని తెలిపారు యర్రగొండ గొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు గిరిజనుల అభివృద్ధికొరకు సబ్ ప్లాన్ నిధులు కేటాయించి అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలని మంత్రిని కోరినారు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ . ఈ సందర్భంగా దోర్నాలలో గోకులం షెడ్ ను అయన ప్రారంభించారు. అయినముక్కల గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు. మోట్ల లో శ్రీ సిద్ది మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మోట్ల సమీపంలోని మల్లికార్జున పురం గిరిజన గూడెంలో చెంచు, గిరిజన ప్రజలకు విద్యుత్ అందించి వారి సమస్య తీర్చడంతో పాటు చెంచు, గిరిజన ప్రజల సమస్యలను మంత్రి తో నేరుగా మాటామంతి కార్యక్రమం ద్వారా తెలుసుకున్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో పాటు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు.కార్యక్రమంలో జిల్లా అధికారులు, వేలాది గిరిజన ప్రజలు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.